



www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

బుధవారం మే 01,2024

శ్రీ క్రోధి నామ సంవత్సరంఉత్తరాయణం - వసంత ఋతువుచైత్ర మాసం - బహళ పక్షంతిథి:అష్టమి రా12.56 వరకువారం:బుధవారం(సౌమ్యవాసరే )నక్షత్రం:శ్రవణం రా12.29 వరకుయోగం:శుభం సా5.43 వరకు కరణం:బాలువ మ1.53 వరకు తదుపరి కౌలువ రా12.56 వరకువర్జ్యం:ఉ.శే.వ6.57 వరకు మరల తె4.16 నుండిదుర్ముహూర్తము:ఉ11.31 - 12.22అమృతకాలం:మ2.34 - 4.06రాహుకాలం:మ12.00 - 1.30యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00 సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 08 సంచిక : 205 వైఎస్ఆర్/కడప బుధవారం 01 మే 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 205 YSR/KADAPA Wednesday, 01 May 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


## అసహనంతోనే ఫేక్ వీడియోలు' : కాంగ్రెస్‌పై మండిపడ్డ అమిత్ షా

దిల్లీ: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)రిజర్వేషన్ల రద్దుపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ..కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు."400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేస్తున్నాను. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడిచేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు" అని అమిత్ షా అన్నారు.అమిత్ షా 'వీడియో సోర్స్'పై పోలీసుల దృష్టి.. సోషల్ మీడియా సంస్థలకు లేఖకర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై



స్పందించారు. "దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు ?అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది" అని తెలిపారు.ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా.."వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉంది" అని తెలిపారు.

## తెలంగాణ టెన్త్ ఫలితాలు: నిర్మల్ ఫస్ట్.. వికారాబాద్ లాస్ట్



హైదరాబాద్: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)తెలంగాణ పదో తరగతి ఫలితాల ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం విడుదల చేశారు. ఫలితాల్లో 91.31 శాతం ఉత్తీర్ణత నమోదైంది.మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. 93.23 శాతం బాలికలు, 89.42 శాతం బాలురు పాసయ్యారు. 99.05 శాతంతో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో..65.10 శాతంతో వికారాబాద్ చివరి స్థానంలో నిలిచాయి. రాష్ట్రంలో 3,927 పాఠశాలలు శతశాతం ఉత్తీర్ణత సాధించినట్లు బుర్రా వెంకటేశం తెలిపారు.

## ఆ ఆత్మ వల్లే 'మహా' రాజకీయాల్లో అస్థిరత...

### శరద్ పవార్‌పై ప్రధాని విమర్శలు

ముంబయి: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)ఆయనకు విజయం లభించకపోతే.. ఇతరుల మంచి పనులను కూడా శరద్‌పవార్ చెడగొడతారని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. మహారాష్ట్రలోని షోలాపూర్ జిల్లా మల్షిరాస్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారువ్యవసాయానికి ఏమీ చేయలేదని ఎన్సీపీ (ఎస్పీ) అధినేత)పై ప్రధాని (%ూవీ వీశీఎఱ%) విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టారు. మహారాష్ట్రలోని అగ్రనాయకుడు ఒకరు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగా చేసిన రోజుల్లో రైతుల అభివృద్ధి కోసం ఎలాంటి కృషి చేయలేదని పవార్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా విమర్శించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు బకాయిల కోసం రైతులు చెరకు కమిషన్ చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చిందన్నారు. "రాష్ట్రంలో ఓ ఆత్మ సంచరిస్తోంది (శరద్ పవార్‌ను ఉద్దేశిస్తూ). దానికి విజయం దక్కకపోతే ఇతరులు చేసిన మంచిని కూడా చెడగొడుతుంది. దాని చర్యలకు మహారాష్ట్ర ఓ బాధిత ప్రదేశం" అని ఆయన వ్యాఖ్యానించారు.ఆ నాయకుడు 45 ఏళ్ల క్రితమే ఈ గేమ్‌ను ప్రారంభించారు. స్వలాభం కోసం రాష్ట్రాన్ని అస్థిర పర్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ఫలితంగా మహారాష్ట్రలోని చాలా మంది ముఖ్యమంత్రులు తమ పదవీకాలాన్ని కూడా పూర్తి చేయలేకపోయారు" అని మోదీ ఆరోపించారు. లోక్‌సభలో సాధారణ మెజారిటీకి అవసరమైన కనీస స్థానాల్లో పోటీ చేయని వారిని ఎన్నుకుని ఓట్లను వృథా చేసుకోవద్దంటూ ప్రజలను ప్రధాని కోరారు.దేశంలో బలమైన ప్రభుత్వం



ఉన్నట్లయితే.. అది వర్తమానంతో పాటు భవిష్యత్తుపై దృష్టి సారించగలదని ప్రధాని పేర్కొన్నారు. 60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పనితీరు.. 10 ఏళ్లలో మోదీ సర్కార్ అభివృద్ధి మధ్య తేడాను గమనించాలన్నారు. పేదరిక నిర్మూలన గురించి హస్తం పార్టీ చెప్పేవన్ని ఉత్తిమాటలేనని ఎద్దేవా చేశారు. పదేళ్లలో తమ ప్రభుత్వం 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించిందని.. 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తోందని పేర్కొన్నారు.

## తండ్రి పేరును జగనే ఛార్జిషీట్‌లో చేర్పించారు:

### షర్మిల



రావులపాలెం: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)ఇవి న్యాయానికి, నేరానికి మధ్య జరుగుతున్న ఎన్నికలని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ ఓడిందంటే..నేరం గెలిచిందని అర్థమని పేర్కొన్నారు. రావులపాలెంలో ఆమె మీడియాతో మాట్లాడారు. "ధర్మానికి, డబ్బుకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రాజశేఖర్‌రెడ్డి పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్చింది కాంగ్రెస్సేనని ఆరోపిస్తున్నారు.ఆయన పేరు ఎఫ్ఐఆర్‌లో కూడా లేకపోతే ఏఏజీ సుధాకర్‌రెడ్డి చేర్పించారు. మూడు కోర్టుల్లో పిటిషన్లు వేయించారు. సుధాకర్‌రెడ్డి పిటిషన్ల మేరకే వైఎస్ఆర్ పేరును సీబీఐ ఛార్జిషీట్‌లో చేర్చింది. ఆ కేసుల నుంచి జగన్ బయటపడాలంటే ఆయన పేరును ఛార్జిషీట్‌లో చేర్చాలనేది వారి ఉద్దేశం.కుమారుడై ఉండి కూడా తండ్రి పేరును చేర్పించారు. ఇలా ఎవరైనా చేస్తారా?ఎంత దుర్మార్గమిది. సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆరు రోజుల్లోనే పొన్నవోలుకు ఏఏజీ పదవిని జగన్ కట్టబెట్టారు. తండ్రి పేరు ఛార్జిషీట్‌లో చేర్పించిన దుర్మార్గం గురించి ఆంధ్రా ప్రజలు ఆలోచించాలి. గత ఐదేళ్లుగా.. జగన్ రిమోట్ కంట్రోల్ ప్రధాని మోదీ చేతిలో ఉంది" అని షర్మిల మండిపడ్డారు.

## ఏపీలో కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టో విడుదల

అమరావతి: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)ఏపీ ఎన్నికల కు తెదేపా-భాజపా-జనసేన కూటమి ఉమ్మడి మ్యానిఫెస్టోను మంగళవారం విడుదల చేసింది. ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబు నివాసంలో మూడు పార్టీల నేతలు దీన్ని ఆవిష్కరించారు.చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, భాజపా రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సిద్ధార్థ్‌నాథ్ సింగ్ ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎన్డీయే హామీల్లో ముఖ్యమైనవిమహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.దీపం పథకం కింద ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితం.ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1,500 చొప్పున ఏడాదికి రూ.18 వేలు అందజేత.నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల చొప్పున భృతి.యువతకు ఏటా 4 లక్షల చొప్పున ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు.ప్రతి ఇంటికీ ఉచిత కుళాయి కనెక్షన్. స్వచ్ఛమైన తాగునీటి సరఫరా.'తల్లికి వందనం' కింద చదువుకుంటున్న పిల్లలకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం.రైతులకు ఏడాదికి రూ.20 వేల చొప్పున పెట్టుబడి సాయం.ఆక్వారైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్.ప్రతి పేద కుటుంబానికి రెండు సెంట్ల ఇంటి స్థలం. నాణ్యమైన సామగ్రితో మంచి ఇంటి



నిర్మాణం.ఇసుక ఉచితం.భూ హక్కు చట్టం రద్దు.సముద్ర వేట విరామ సమయంలో మత్స్యాకారులకు రూ.20వేల సాయం.బోట్ల మరమ్మతులకు ఆర్థిక సాయం.చిరు వ్యాపారులకు వడ్డీలేని రుణాలు.బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం.

## కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోంది :

### సీఎం రేవంత్



హైదరాబాద్: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు భారాస అధినేత కేసీఆర్ ప్రయత్నిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని ఎక్స్(ట్విటర్)లో విరుచుకుపడ్డారు.ఎక్స్‌లో తప్పుడు సమాచారాన్ని పోస్టు చేస్తున్నారు. మొన్న సూర్యాపేట, నిన్న మహబూబ్‌నగర్, ఇవాళ ఓయూపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే నెలపాటు హాస్టళ్ల మూసివేతకు నోటీసు ఇచ్చారు. అందులో విద్యుత్, నీటి కొరత గురించి ప్రస్తావించారు. మేం వచ్చాకే మూసేస్తున్నట్లు చెప్పడం ఆయన రాజకీయ దిగజారుడుతనానికి పరాకాష్ఠ" అని రేవంత్ విమర్శించారు.

## సునీత, బీటెక్ రవిల వ్యాజ్యాల నుంచి తప్పుకొన్న మరో ధర్మాసనం

అమరావతి: ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుపై మాట్లాడొద్దంటూ కడప జిల్లా కోర్టు (పీడీజే) ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన కుమార్తె నర్రెడ్డి సునీత, పులివెందుల తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి దాఖలు చేసిన వ్యాజ్యాల విచారణ నుంచి జస్టిస్ యు.దుర్గాప్రసాదరావు, జస్టిస్ జె.సుమతిలతో కూడిన ధర్మాసనం తప్పుకుంది.మరో బెంచ్ ముందుకు విచారణకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని హైకోర్టు రిజిస్ట్రీని సోమవారం ఆదేశించింది. ఈ వ్యాజ్యాల విచారణ నుంచి ఇప్పటికే ఓసారి జస్టిస్ ఏవీ శేషసాయి నేతృత్వంలోని ధర్మాసనం వైదొలగిన విషయం తెలిసిందే. వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాపా అధ్యక్షుడు, ఆ పార్టీ నేతలపై ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని, న్యాయస్థానాల్లో పెండింగ్‌లో ఉన్న ఏ కేసుల గురించీ మాట్లాడొద్దంటూ కడప కోర్టు ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే.



# పదవీ విరమణ శుభాకాంక్షలు



కడప ఏప్రిల్ 30 (తరణం విలేకరి)కడప జిల్లా వృత్తి విద్య( డి ఈ వి వో) జిల్లా అధికారి శ్రీనివాసులు రెడ్డి (30.04.2024) మంగళవారం పదవీ విరమణ చేయు శుభ సందర్భముగా ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘం కడప జిల్లా శాఖ శుభాకాంక్షలు తెలియజేస్తూ కడప జిల్లాకు బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లాలో అడ్మినిస్ట్రేషన్ కానీ నాడు నేడు పనులకు గాని పరీక్షల విభాగంలో గాని ప్రత్యేకమైన దృష్టి పెట్టి నిష్పక్షపాతంగా ఎక్కడ ఎటువంటి సమస్యలకు తాగు ఇవ్వకుండా ఆయన పరిపాలన దిగ్విజయంగా పూర్తి చేసుకొని పదవీ విరమణ చేయుచున్నారు ఆయనకు ఆయురారోగ్యాలు ఆయన శేష జీవితము మరి కొద్ది రోజులపాటు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయన సేవలు కొనసాగించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం జిల్లా సెక్రెటరీ చెప్పాలి రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు

# రీజెన్సీ నలందా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం



రాజంపేట.ఏప్రిల్. 30 (తరణం ప్రతినిధి)రాజంపేట పట్టణంలోని రీజెన్సీ నలందా విద్యాసంస్థలో 1995-97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివిన విద్యార్థులు 27 సంవత్సరాల తరువాత మళ్లీ అదే కళాశాలకు చేరుకొని ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు . ఇందులో భాగంగా ఇక్కడ విద్యను అభ్యసించిన సమయంలో విద్యార్థులు చేసిన అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఒకరినొకరు పరిచయ కార్యక్రమాన్ని చేసుకున్నారు. అదేవిధంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఐనటువంటి శేషారెడ్డి, శేషం రాజు, ప్రభాకర్ నాయుడు, బూపతి, రంగ ప్రసాద్, సురేష్, చంగల్ రెడ్డి, పి.సి.చౌదరి, ప్రసాద్, రమణ లను ఘనంగా సత్కరించి గౌరవించారు. చివరగా గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని ప్రభాకర్ రాజు, జాఫర్, జయ ప్రసాద్, వెంకటేష్ ప్రసాద్, బాలాజి, కవిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడంతో పూర్వ విద్యార్థులందరూ వారిని ప్రత్యేకంగా అభినందించారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించాలని గుల్జార్ భాష ప్రచారం



రాజంపేట.ఏప్రిల్. 30 (తరణం ప్రతినిధి)రాజంపేట పార్లమెంట్ అసెంబ్లీ నియోజకవర్గం లో ఎన్నికల ప్రచారం వేడెక్కింది. రాజంపేటకు చెందిన మైనార్టీ నాయకులు గండికోట గుల్జార్ భాష మంగళవారం రాజంపేట పట్టణంలో అత్యధికంగా మైనారిటీలు నివసిస్తున్న ఉస్మానగర్ లో రాజంపేట ఎన్డీఏ కూటమి అభ్యర్థులు పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి, అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంలకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తలుపు తట్టి ఎన్డీఏ కూటమి అభ్యర్థులైన సుగవాసి బాలసుబ్రమణ్యం కు సైకిల్ గుర్తుపై, లోక్ సభ భాజపా అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి కి కమలం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత వైయస్ఆర్సీపీదే.

## నీరుగట్టువారిపల్లె నేతన్నల సమస్యలు చిత్తశుద్ధి తో పరిష్కరిస్తాం. చేనేత కార్మికులు ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలవాలి. రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి.



మదనపల్లె ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : చేనేత రంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చేనేత కార్మికులు అండగా నిలవాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం మదనపల్లి పట్టణం, నీరుగట్టువారిపల్లెలోని ఆర్.ఆర్.కళ్యాణ మండపం నందు చేనేత నాయకులు, చేనేత కార్మికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి ఉదయ్ కుమార్, ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీం అస్లాం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, వ్యవసాయ కమిటీ ఛైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, తొగట కార్పొరేషన్ డైరెక్టర్ శీలం రమేష్ రమణమ్మ, కురబ కార్పొరేషన్ డైరెక్టర్ దండు రామాంజులు, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా రెడ్డి, జెసిఎస్ ఇంచార్జ్ అనంత మునిశేఖర్, క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు, కౌన్సిలర్లు వెంకట శివారెడ్డి, ఎస్.వి.రమణ, రామిశెట్టి శివయ్య, ఎం.వి.రమణ, భాను ప్రకాష్, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, యువ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి, తట్టి నాగరాజు రెడ్డి, తట్టి వేణుగోపాల్ రెడ్డి, శ్రీ చందు, పురం సహదేవ, నరసింహులు, మాజీ సైనికుడు చిప్పిలి మల్లికార్జున్ రెడ్డి, నల్లచెరువు బాషా, హేమంత్ కుమార్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఐదేళ్ల పాలన కాలంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. చేనేత కార్మికుల సమస్యలను దృష్టిలో ఉంచుకొని మగ్గం యజమానులు, చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం అమలు చేసి ఏడాదికి రూ.24 ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారని కొనియాడారు. ఈ మొత్తాన్ని మరింత పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉందన్నారు. నీరుగట్టువారి పల్లి టిడిపికి కంచుకోటగా ఉండేదని, ప్రస్తుతం వైసిపికి అడ్డగా మారిందన్నారు. 33,34,35 వార్డులలో అత్యధిక మెజారిటీ రావడమే ఇందుకు నిదర్శన మన్నారు. నీరుగట్టు వారి పల్లి పట్టు చీరలకు ఓ బ్రాండ్ ఇమేజ్ తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం మేనిఫెస్టోలో నేతన్న నేస్తం ఆర్థిక సాయాన్ని పెంచడం జరిగిందన్నారు. రాజంపేట పార్లమెంట్ అభివృద్ధికి, మదనపల్లి నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేయడానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ఏ సమస్య వచ్చినా ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చునని తెలిపారు. మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ ఎంతో మంచి వ్యక్తి అని, ప్రజలకు మంచి చేస్తాడని త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆయనను, ఎంపీగా తనను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు, ప్రజలు సమస్యల్లో ఉంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనసు చలించి పోతుందన్నారు. ఇంత గొప్ప మనసున్న నాయకుడు మన ముఖ్యమంత్రిగా ఉండడం అదృష్టమన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకోవాలని సూచించారు. తనకు మీ ఆశీస్సులు కావాలని, ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సి దేశాయ్ తిప్పారెడ్డి, నరేష్ కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ మదనపల్లె నియోజక వర్గంలో వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి జీవనాధారం కల్పిస్తున్న రంగం చేనేత రంగమని ఈ రంగాన్ని అన్ని విధాల వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. చేనేత రంగం సంక్షోభంలో లేకుండా సుభిక్షంగా ఉన్నప్పుడు మాత్రమే అనుబంధ రంగాలన్నీ ఆర్థిక పరిపుష్టితో ఉంటాయన్నారు. స్థానిక నాయకులు ఎంపీ దృష్టికి తీసుకొచ్చిన చేనేత సమస్యలన్నింటినీ పరిశీలించి త్వరలోనే పరిష్కారం చూపడం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చేనేత కార్మికులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ గెలుపు కోసం ప్రజలు నాంది..

## గూడూరు అభ్యర్థి సునీల్ కుమార్



నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )టిడిపి ప్రచారాలకు వచ్చే జన సందోహమే పార్టీ గెలుపుకు నాంది అని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ది పాశిం సునీల్ కుమార్ తెలిపారు. చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు,నాంచారమ్మ పేట, పెంటపాడు గ్రామాల్లో టిడిపి అధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు, నాంచారమ్మపేట, పెంటపాడు గ్రామాల్లో టిడిపి నాయకులు పెట్లాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి అద్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్ది పాశిం సునీల్ కుమార్ కు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. బాణా సంచా పేల్చారు. మహిళలు ఆయనకు మంగళ హారతులు పట్టి ఆశీర్వదించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిల్లకూరు, తీపనూరు గ్రామాలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ప్రవీణ్ కుమార్ రెడ్డి అధ్వర్యంలో టిడిపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ... ప్రధారానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనడం పార్టీ గెలుపుకు నాంది అని తెలిపారు.గత టిడిపి వాయాంలో జరిగిన అభివృద్ధి తప్ప. -వైకాపా హయాంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, వచ్చేఎన్నికల్లో కూటమిని గెలిపించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లు రెడ్డి, సర్పంచి శనగా హరిత, నాయకులు శ్రీధర్ రెడ్డి, పొంగులూరు శ్రీనివాసులు రెడ్డి, మదురెడ్డి, శ్రీకిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# నా లక్ష్యం యువత భవిష్యత్తే....

## బుధవారం నెల్లూరుకి వస్తోన నారా లోకేష్ యువకులతో లోకేష్ ముఖాముఖి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరుస్తా. మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ



నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )నా లక్ష్యం యువత భవిష్యత్ అని...చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి...వారి తల్లిదండ్రుల ఆకాంక్ష నెరవేరుస్తానని...మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో... ఆయన నెల్లూరు నగరం 3వ డివిజన్..3వ మైల్.. అంబేద్కర్ నగర్లో డోర్ టు డోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా నారాయణకి స్థానిక ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డివిజన్లో ఇంటింటికెళ్లి... 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని తెలియజేశారు. అలాగే మే 13న జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై రెండు ఓట్లేసి...నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డిని ఎంపీగా భారీ మెజారిటీతో గెలిపించాలని నారాయణ అభ్యర్థించారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మీడియాతో మాట్లాడుతూ..ఈ డివిజన్లో నివసించే వారందరి సగటు ఆదాయం తక్కువ అన్నారు. ఖచ్చితంగా వీరి ఆదాయం పెరిగేందుకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. నిరుపేదలకి సంక్షేమంతోపాటు వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలన్నారు. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వంలో 28 వర్కులను టేకప్ చేశామని గుర్తు చేశారు. ఎండ్ టూ ఎండ్ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్, నెక్లెస్ రోడ్డు, బారా షహీద్ దర్గా, షాదీ మంజిల్, అన్న క్యాంటీన్లు, ఆలయాల వద్ద ఘాట్లు, సెంట్రల్ లైటింగ్, నిరుపేదల కోసం 43 వేల టిడ్కో గృహాలు ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. వాటిలో దాదాపు 80 నుంచి 90 శాతం పూర్తయిపోయాయన్నారు. 2019 ఎలక్షన్ కోడ్ రావడంతో...ఆ పది శాతం మిగిలిపోయాయని...ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటిని కనీసం టచ్ కూడా చేయలేదని ఆరోపించారు. మన ప్రభుత్వం రాగానే...ఫస్ట్ మిగిలిపోయిన వర్క్ లన్నీ కంప్లీట్ చేస్తానని హామీ ఇచ్చారు. ప్రధానంగా యువతకు ఉద్యోగాలు రావాలంటే... మళ్లీ చంద్రబాబే అధికారంలోకి రావాలన్నారు. నేను అధికారంలోకి రాగానే నెల్లూరులో యువత, మహిళల ఆర్థికాభివృద్ధి కోసం...స్కిల్ డెవలప్ మెంట్ ఏర్పాట్లు చేసి... వారికి అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో...ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటును...సైకిల్ గుర్తుపై వేసి...ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, నన్ను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి రాగానే..నెల్లూరుని నెం.1 మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు.బుధవారం నెల్లూరుకి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వస్తున్నారన్నారు. సాయంత్రం 4 నుంచి 6 గంటల సమయంలో నెల్లూరు నగరంలోని వీఆర్సీ మైదానంలో బహిరంగ సభ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యంగా యువకులతో ఆయన ముఖాముఖి అవుతారన్నారు. వాళ్లతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకొని...ప్రభుత్వం తరపున ఏ విధంగా సహాయ సహకారాలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. యువకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# పార్టీ మారితే పిస్టల్ తో కాల్చి చంపేస్తామని బెదిరిస్తారా?

## పోతుకుంట రమేష్ నాయుడు

రాజంపేట.ఏప్రిల్. 29(తరణం ప్రతినిధి)వైసిపి నాయకుల ఆగడాలు రోజుకు రోజుకు పెరిగిపోతున్నాయని, మొన్న పెనగలూరు లో , నిన్న పుంగనూరులో వైసిపి గుండాలు రెచ్చిపోతూ ఎన్డీఏ కూటమికి అనుకూలంగా మారుతున్న వారిపై ఏకంగా అర్ధరాత్రులు వారి ఇంటికి చేరుకొని నుదుటికి గన్ తో గురిపెట్టి చంపుతామని బెదిరిస్తూ, విచక్షణ రహితంగా దాడులు చేస్తూ ద్వితీయ శ్రేణి నాయకులను,ఓటర్లను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,రాజంపేట రైల్వే కోడూరు నియోజవర్గాల ఎన్ డి ఏ కూటమి ఎన్నికల సమన్వయకర్త పోతు గుంట రమేష్ నాయుడు ధ్వజమెత్తారు. మంగళవారం రాజంపేట లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూరాజంపేట ప్రాంతంలో గత ఎన్నికల్లో ఎప్పుడు కూడా గన్ కల్చర్ లేదని తెలిపారు.నేడు వైసిపి ఓడిపోతుందని భయపడి టిడిపి బిజెపి జనసేన లో ఉన్న నాయకులను వైసిపి వారు బెదిరించడం చాలా సిగ్గుమాలిన చర్య అని దుయ్యపట్టారు. మొన్న రాత్రి పెనగలూరు మండలం సిద్ధవరం పంచాయతీకి చెందిన సిద్ధవరం వెంకటేశ్వర రెడ్డి ఇంటికి వైసిపి గుండాలు 6 మంది రాత్రి 11.30 గంటలకు వెళ్లి వారి ఇంటి తలుపు తట్టి బయటికి పిలిచి మొబైల్ ఫోన్ లాక్కొని తలపై గన్ తో గురిపెట్టి చంపేస్తామని బెదిరిస్తూ వెంటనే ఊరు వదిలిపెట్టి పోవాలని ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎన్నికలు ముగిసే వరకు మళ్లీ గ్రామంలోకి రాకూడదని వార్నింగ్ ఇవ్వడం చూస్తుంటే వైసిపి నాయకులు రౌడీయిజాన్ని పెంచి పోషిస్తున్నట్లుగా ఉందని ఆరోపించారు. రాజారెడ్డి కాలంలో కూడా ఈ విధంగా రాజంపేట ప్రాంతంలో ఎక్కడ కూడా గన్ బెదిరింపులు చూడలేదని తెలిపారు. రాజంపేట ప్రాంత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొత్తగా పార్టీ మారితే గన్ తో కాల్చి చంపేస్తామని బెదిరించే సంప్రదాయాన్ని సంస్కృతిని వైసిపి నాయకులు తీసుకురావడం చాలా దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ఓటును ఎవరైనా ఎవరినైనా రిక్వెస్ట్ గా అడగాలే తప్ప ఇలా బెదిరించడం మంచి సంప్రదాయం కాదని దీనికి పాల్పడిన వారిని పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరుతూ బిజెపి డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఎన్నికల సంఘం పోలీసు వ్యవస్థ దీనిని



నిర్లక్ష్యం వహించకుండా ఇంటిపై దాడికి వచ్చిన వారిని వెంటనే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకొని ప్రజాస్వామ్య మనుగడకు పాటుపడాలని తెలిపారు. లేనిపక్షంలో ప్రజలకు ఎన్నికల వ్యవస్థ ,పోలీసులు పైన నమ్మకం పోతుందని తెలిపారు. అదేవిధంగా ఇటీవల రాజంపేటకు చెందిన ఒక ప్రముఖ కాంట్రాక్టర్ ఇంటికి వెళ్లి మీరు ఎన్నికల్లో మాకు సపోర్ట్ చేయకపోతే తర్వాత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎంపీ స్వయం గా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని తెలిపారు. అధికారంలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధులే ఇలాంటి గన్ కల్చర్ను రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తే ఇక ప్రజలకు భద్రత ఏముంటుందని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి .హరి ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు, బిజెపి మండల ఉపాధ్యక్షులు డాక్టర్ రేణు ప్రసాద్ రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి సూర్యచంద్ర, ఆర్టీఐ సెల్ జిల్లా కన్వీనర్ ఈ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ఆరోగ్య రక్షణకు పాటించ వలసినజాగ్రత్తలు

## - డా. షాకీర్ హుస్సేన్



వేసవిలో ఆరోగ్య జాగ్రత్తల కోసంపాటించవ లసిన జాగ్రత్త ల గురించి కమలాపురం ప్రభుత్వ హోమియో వైద్యులు డా. షాకీర్ హుస్సేన్ పలుజాగ్రత్త సూచనలు తెలియజేశారు.మంగళవారం ఆయన తనను కలిసిన మీడియా ప్రతినిధులతోమాట్లాడుతూ ఎండాకాలంలో వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు హోమియోలో మంచి మందులుఉన్నాయ న్నారు. శరీరంలో నీటి శాతం, లవణాలు ఎక్కువ స్థాయిలో పడిపోతా యని,దీనివలన నీరసం,కళ్ళు తిరగడం కిడ్నీలో రాళ్లు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉ ంటాయన్నారు. వీటిని నివారించే దుకు ఎండలో తిరగడం తగ్గించుకోవా లని, తప్పనిసరి పరిస్థి తుల్లో తెల్లని దుస్తులు ధరించాలన్నారు, జీన్స్ , బిగుతు వస్త్రాలు వాడకుండా సున్నితమైన వస్త్రాల ను ధరించాలన్నారు. తలకు టోపీని తప్పక ధరించాలన్నారు ప్రతిరోజు 5 లీటర్ల నీటిని సేవించాలని శీతల పానీయాలు ఎక్కువగా తీసుకోవాల న్నారు. పెసర పప్పు, ఖర్జూర, దోస పండ్లుతరచుగాతీసుకోవాలని అన్నారు. అలసట, తలనొప్పి ,అధిక జ్వరము, కళ్ళు తిరగడం వంటి వాటికి కూడా హోమియోపతి వైద్యం కలద ని. వైద్యాధికారి డాక్టర్ షాకీర్ హుస్సేన్ తెలిపారు .

# జగన్ రెడ్డికి బుద్ధి చెప్పండి రామకృష్ణ,రమేష్ ను గెలిపించండి

(అనకాపల్లి.ఏప్రియల్30, తరణం ప్రతినిధి)మే 13,వ తేదీన జరుగుచున్న ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి తరఫున జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా కొణతాల రామకృష్ణ గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్నారని బిజెపి తరఫున పార్లమెంట్ అభ్యర్థిగా సీఎం రమేష్ కమలం గుర్తుపై పోటీ చేస్తున్న విషయాన్ని జీవీఎం 80,వ వార్డ్ (పాత 24వ వార్డు)లో ముత్రాస్ కాలనీలో తెలుగుదేశం పార్టీ నాయకులు దూలం ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు.ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టారని దాన్ని చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ బడుగు బలహీన హరిజన గిరిజన వర్గాలకు 122 సంక్షేమ పథకాలు అమలు చేస్తే జగన్ రెడ్డి వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 100 పథకాలు రద్దు చేశారని తక్కిన పథకాలకు పేర్లు మార్చి జగన్ రెడ్డి ఫోటోలు వేసుకొని ప్రచారం చేసుకున్నారు తప్ప చేతి వృత్తులు చేసుకునే వారికి భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేశారని మా ప్రాంతంలో

ఉన్న ప్రజలకు వైసిపి ప్రభుత్వం వల్ల అన్యాయం జరిగిందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రతి ఇంటికి న్యాయం జరుగుతుందని పథకాలన్నీ ఇంటి వద్దకే వస్తాయని ఓటర్లకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మైపాలి శ్రీనివాసరావు మైపాలీ గోపి అంగులూరి కౌశిక్ వీరాల శ్రీనివాసరావు సనికంటి పవన్



కుమార్ కాకర అప్పారావు ఎన్నింటి మోహన్ ఎన్నింటి చిట్టిబాబు దూలం త్రినాథ్ ఎన్నింటి నారాయణరావు సనికంటి దుర్గ అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ విజయం అందించండి.



కమలాపురం, ఏప్రిల్ 30 (తరణం విలేకరి)కడప జిల్లా కమలాపురం నియోజ కవర్గం,సి.కె.దిన్నె మండలంలోనిఊటుకూరు నుంచి భారీబైక్ ర్యాలీ,భారీ గజమాలతో భారీ జనసంద్రం మధ్య కమలాపురం వైసిపి అభ్యర్థి రవీంద్రనాథ్ రెడ్డి,కడప ఎంపీ అవి నాష్ రెడ్డి,సి.కె.దిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి లుఎన్నికల ప్రచారం నిర్వహించారు.జగనన్న ఇస్తున్న సంక్షేమ పథకాలకు, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్ర మాలు చూసి వైసీపీకే మరోమారు ఓటువేసి హ్యాట్రిక్ విజయం అందించా లని ప్రజలను కోరారు.

# నగదు,మద్యం అక్రమ రవాణా పై నిఘా పెంచాలి..

## కలెక్టర్ హరి నారాయణన్

నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నగదు మద్యం అక్రమ రవాణాపై నిఘా పెంచాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ నోడల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు లేకుండా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద విస్తృతంగా తనిఖీలు చేపట్టాలన్నారు. చెక్ పోస్టుల్లో సీజ్ చేసిన నగదును డిస్టిక్ గ్రీవెన్స్ కమిటీ వెంటనే చర్యలు తీసుకొని పరిష్కరించ డానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలకు కేటాయించిన అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధుల ఉత్తర్వులను వెంటనే ఇవ్వాలన్నారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బందికి అవసరమైన బస్సులను సిద్ధం చేయాలని రవాణా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఎస్. ఎస్. టి టీములకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సంబంధించి సి విజిల్ యాప్ లో వచ్చిన అన్ని ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆయన




చెప్పారు. ఈ సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఎన్నికల నోడల్ ఆఫీసర్లు చందర్ ,కె. నాగమల్లేశ్వర్ రెడ్డి, శ్రీధర్, విద్యాసాగర్, రామారావు, టి. బాపిరెడ్డి,కన్నమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల చెంతకే పాలన తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే..

## గూడూరు అభ్యర్థి మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి



నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )సీఎం జగన్ నేతృత్వంలో ప్రతి ఇంటికి లబ్ది చేకూరిందని, త్వరలో జరగబోవు ఎన్నికల్లో వైకాపాను ఆదరించి గెలిపించాలని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి కోరారు. గూడూరు పట్టణంలోని 26వ వార్డులో ఆయన నాయకులు, అభిమానులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. గూడూరు పట్టణంలోని 26వ వార్డులో వైకాపా అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగా మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి పాల్గొన్నారు. ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలతో మాట్లాడి వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని కోరుతూ ప్రజలకు కరపత్రాలు అందజేశారు. పలువురు నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా రేవంత్ చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా సీఎం జగన్మోహన్ రెడ్డి నెరవేర్చి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్నారని తెలిపారు. గ్రామ, వార్డు స్థాయిల్లోనే సచివాలయం, వాలంటీర్ వ్యవస్థలను తీసుకొచ్చి ప్రజల చెంతకే పాలన తెచ్చిన ఘనత జగన్మోహన్ రెడ్డిదేనని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు అందించిన జగన్ ను మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని, గూడూరు అభ్యర్థి మేరిగ మురళీదర్ ను గెలిపించాలని ఆయన ప్రజలను కోరాడు. ఇంకా మరికొందరునాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు లోమిడి శ్రీనివాసులు, నాయకులు నాగులు, అశోక గజపతి రాజు, తాళ్ళూరు శ్రీనివాసులు, సుబాన్, మాదవ్, ఆల్తాఫ్, రఫి,జయరామయ్య, విజయ్, వినోద్, శ్రీనివాసులు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను సన్మానించిన చేనేత నాయకులు.

మదనపల్లె ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డిలను నీరుగట్టువారిపల్లి చెందిన చేనేత విభాగం నాయకులు పురుం సహదేవ, నరసింహులు, గంగుల్ రెడ్డి, సుధాకర్, ఫిల్టర్ వాటర్ నూర్ తదితరులు భారీ గజమాలతో సన్మానించారు. సోమవారం మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లెలోని ఆర్.ఆర్.కళ్యాణ మండపం నందు చేనేత విభాగం నాయకులు, చేనేత కార్మికులతో ఎంపీ మిథున్ రెడ్డి ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో వీరు ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పురుం సహదేవ, నరసింహులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటయ్యాక చేనేత రంగం పూర్వ వైభవం సంతరించు కుందన్నారు. చేనేత యజమానులు, కార్మికులకు నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేలు అందజేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అండగా నిలిచారని కొనియాడారు. ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి చొరవతో చేనేత కార్మికుల సమస్యలను పరిష్క రించడం శుభపరిణామ మన్నారు. ఎంపీ మిథున్ రెడ్డి గొప్ప రాజకీయ నాయకుడు అన్నారు. గత 10 సంవత్సరాలలో రాజంపేట పార్లమెంటు తోపాటు మదనపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. త్వరలో



జరగబోవు ఎన్నికల్లో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం చేనేత కార్మికులు చిత్తశుద్ధితో పనిచేయాలని పిలుపు నిచ్చారు.

# ముమ్మరంగా టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రచారం

## పలు గ్రామాల 60 కుటుంబాలు టిడిపిలో చేరిక





సిద్ధవటం ఏఫ్రిల్ 30(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాజంపేట తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మంగళవారం మండలంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు మండలంలోని బొగ్గిడివారిపల్లి,చాముండేశ్వరి పేట,ఉప్పరపల్లి తదితర గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు.ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. టీడీపీ అధికారంలోకి వస్తే చేనేత కుటుంబాలు అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం వైసీపీ నుండి 60 కుటుంబాలు టిడిపిలో చేరారు మాధవరం-1, కుమ్మరినాయుని పల్లి,పాలకొండ్రాయుని పల్లి, బొగ్గిడివారిపల్లి గ్రామాలకు చెందిన వైసీపీ కుటుంబాలు బాలసుబ్రమణ్యం సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు వారికి ఆయన పార్టీ కండువా వేసి ఆహ్వానించారు కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రయివేటు ఆస్పత్రుల నిర్వహణకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి.

## డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య

రాయచోటి ఏప్రిల్30 తరణం ప్రతినిధి ప్రయివేటు ఆస్పత్రుల నిర్వహణకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరని అన్నమయ్య జిల్లా డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య హెచ్చరించారు.మంగళవారం డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య,డి.పి.ఎమ్.ఓ డాక్టర్ రియాజ్బేగ్ మరియు డి.ఎన్.ఎమ్.ఓ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డిలతో కలసి జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ను తనిఖీ చేశారు.తనిఖీ లో భాగంగా ఏ.పి.ఏ. పి.ఎమ్.సి.ఈ. చట్టం 2002 ప్రకారం ప్రోటోకాల్ కు సంబంధించిన అన్ని వసతులు ఏర్పాటు చేసుకున్నట్లైతేనే వారు ఆస్పత్రులు నిర్వహించుకోవడానికి అనుమతి ఇస్తామని తెలిపారు. పార్కింగ్ ప్రదేశం, రోగులు వేచియుండు గది,పొల్యూషన్ సర్టిఫికెట్, బయో వేస్టజ్ నిర్వహణ ,ఫైర్ ఎన్.ఓ.సి,బిల్డింగ్ ప్లాన్ అప్రూవల్,వైద్యుల మరియు పారామేడికల్ సిబ్బంది వివరాలు వారి సరిఫికెట్లు,మంచినీటి సౌకర్యం, ప్రమాదాల నిర్వహణ,శానిటేషన్,ఆస్పత్రిలో ఉన్న వార్డులు, పడకలు,ల్యాబ్,ఆపరేషన్ థియేటర్ నిర్వహణ,జెనరేటర్ ఏర్పాటు మొదలైనవి అన్నియు చెక్లిస్ట్ ప్రకారం పరిశీలించారు. ప్రజల ఆరోగ్య భద్రత విషయంలో





ప్రయివేటు ఆస్పత్రులు నిర్ధేశించిన ప్రమాణాలు పాటించాలని లేని ఎడల లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు.

# ఉమ్మడి పార్టీ ల అభ్యర్థుల గెలుపు కోసం భువనేశ్వరి సత్య ప్రచారం.

మదనపల్లె ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : ఉమ్మడి పార్టీల రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపు కోసం మదనపల్లె పట్టణం, నీరుగట్టువారి పల్లెలో బిజెపి నాయకులు భువనేశ్వరి సత్య ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. మంగళవారం 3వ వార్డు పరిధిలోని మునెప్ప కాలనీ, జన్మభూమి కాలనీ, వీవర్స్ కాలనీలో బిజెపి, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటిటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి సత్య మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడున్నర సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సమర్ధవంతమైన పాలన అందించారన్నారు. అవినీతి రహిత పాలన అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. వైకాపా పాలనలో చేనేత రంగం కుదేలైందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కిరణ్ కుమార్ రెడ్డి దృష్టికి చేనేత సమస్యలు తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై, షాజహాన్ బాషాకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి,శ్రీకాంత్, బి.సుబ్బరాం, డి.నాగరాజు, కె.శ్రీనివాసులు,



గోకుల్, బాబు, పురుషోత్తం, చిన్న, రవి, పండు, శివ మరియు ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి నుంచి వైసీపీ లోకి 50 కుటుంబాలు చేరిక



సిద్ధవటం ఏప్రిల్ 30(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) ఉప్పరపల్లి పంచాయతీలోని హరిజనవాడకు చెందిన సుమారు 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ పార్టీలోకి చేరారు రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి తనయుడు అకేపాటి సాయి భరత్ రెడ్డి,మండల ఇంచార్జ్ మేడా మధుసూదన్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి,కనపర్తి సుబ్బారెడ్డి,స్థానిక సర్పంచ్ బాలాజీ,మేరువ ఈశ్వరయ్య, వెంకటసుబ్బయ్యల ఆధ్వర్యంలో వారు పార్టీ కండువా వేసుకున్నారు సర్పంచ్ బాలాజీ కాలనీ వాసులకు చేసిన అభివృద్ధిని చూసి పార్టీలో చేరామని ఎస్సీ కాలనీ మహిళలు తెలిపారు. కార్యక్రమంలో అన్నికా భాస్కర్, చెరువుపల్లి శివ,ఏమికా భరత్,బొమ్మ తిట్టి ఆదిలక్ష్మి, ఏమిక నారాయణమ్మ, ధన్యతు సునీత,గద్దె సుబ్బమ్మ,సి కె కౌసల్య చిన్న గద్య సుబ్బమ్మ,ఉప్పుటూరు భారతమ్మ పులి చిన్నక్క,దుర్గయ్య,బొమ్మిశెట్టి పవన్ బొమ్మిశెట్టి నాగేంద్ర చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీరాజ్ వ్యవస్థకే ఒక ఆణిముత్యం







ఒంటిమిట్ట ఏప్రిల్ 30 తరణం విలేకరి నిజాయితీతో తమ విధులను నిర్వర్తించి ఉన్నత అధికారుల మన్ననలను పొందిన వ్యక్తి ఒంటిమిట్ట మండల పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి బస్సెట్టి సుబ్రహ్మణ్యం అని జిల్లాస్థాయి ఇంజనీరింగ్ అధికారులు కొనియాడారు. పదవీ విరమణ సందర్భంగా ఒంటిమిట్ట ఎంపీడీవో కార్యాలయంలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి నుండి పలు ఇంజనీరింగ్ అధికారులు హాజరై ఆయన సేవలను కొనియాడారు. అంకిత భావానికి బస్సెట్టి సుబ్రహ్మణ్యం మారుపేరు అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక ఆణిముత్యం లాంటివాడని అన్నారు. ప్రభుత్వము చేపట్టిన మనబడి నాడు నేడు, సచివాలయ నిర్మాణాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు, రోడ్లు తదితర నిర్మాణాలు చేపట్టడంలో చాకచక్యంగా వ్యవహరించే వారిని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా నిర్మాణాల చేపట్టాలన్న చాకచక్యంగా వ్యవహరించే పూర్తి చేసే వారిని, ఉన్నతాధికారుల మన్ననలను పొందే వారిని అన్నారు. అందరికీ అనుకూలంగా ఉంటూ తమ విధులను సక్రమంగా నిర్వహించే వారని కొనియాడారు. ఎలాంటి వారిని ఇబ్బంది పెట్టె మనస్తత్వం ఆయనది కాదని అన్నారు. పదవి విరమణ అనేది ఉద్యోగంలో ఒక భాగము మాత్రమే అని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక రోల్ మోడల్ గా నిలిచారని ఆయనను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ఈఈ రామచంద్రనాయక్, కడప ఈఈ రామచంద్రారెడ్డి, రాజంపేట డిఇ రవి శంకరయ్య, ఈవో పి ఆర్ డి కుమార రంగయ్య, మాజీ ఈఈ జయచంద్ర రెడ్డి, ఒంటిమిట్ట, సిద్ధవటం మండలాల మండల స్థాయి అధికారులు, ఎంపీపీ కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ సివిల్ జడ్జి లతకు ఘనంగా వీడ్కోలు



రాజంపేట. ఏప్రిల్. 30 (తరణం ప్రతినిధి)రాజంపేట కోర్ట్ ఆవరణలో సోమవారం నందలూరు కోర్టులో జూనియర్ సివిల్ జడ్జిగా నిధులు నిర్వహిస్తున్న కే.లత గుంటూరుకి బదిలీ కావడంతో రాజంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ నాసిరుద్దీన్ ఆధ్వర్యంలో ఆమెకు ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సభకు రాజంపేట, నందలూరు ప్రాంతాలకు చెందిన న్యాయవాదులు అందరూ హాజరై పరిష్కరించిన కేసులను, సేవలను కొనియాడారు, అనంతరం లతను శాలువాలతో ఘనంగా సత్కరించారు ,ఆమె స్థానంలో కడప అడిషనల్ చీఫ్ న్యాయమూర్తి నందిని బాధ్యతలు చేపట్టారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడి ప్రచారం.

మదనపల్లె ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) : మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం ఆయన తనయుడు యువ నాయకులు అబిద్ ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం రాత్రి కొత్తపల్లి పంచాయతీ, దండువారిపల్లిలో కన్వీనర్ మహేష్ బాబు ఆధ్వర్యంలో ఇంటికి వెళ్లి వైఎస్ఆర్సిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబిద్ మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారికి అండగా నిలిచారన్నారు. సంక్షేమ పాలన యధావిధిగా కొనసాగాలంటే వైఎస్సార్సీపీని మరోసారి ఆదరించాలన్నారు. ఆనంతరం కన్వీనర్ మహేష్ బాబు మాట్లాడుతూ రాజంపేట పార్లమెంటుతో పాటు మదనపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ఎంపీ మిథున్ రెడ్డి పాత్ర అమోఘమన్నారు. వైఎస్సార్సీపి ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకుని త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్,ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రాటకొండ నవీన్, దండువారిపల్లి రమణ, దండువారిపల్లి దయాకర్ రెడ్డి,బోరింగ్ వెంకటేష్,కొత్త ఇండ్లు కన్వీనర్ హబీబ్, షమా,



ఆయాజ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# భగీరథ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## రాష్ట్ర సగర సంఘం తీర్మానం



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):మే 14వ తేదీన జరగనున్న శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో ఘనంగా నిర్వహించాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానించింది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని గచ్చిబౌలి అంజయ్య నగర్ లోని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఆ సంఘం కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కోడ్ ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించని కారణంగా శ్రీ శ్రీ శ్రీ సగర భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ కమిటీలు మొదలుకొని జిల్లాల వారీగా ప్రత్యేక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని కార్యవర్గ సమావేశం అన్ని జిల్లాలకు పిలుపునిచ్చింది. భగీరథ జయంతి ఉత్సవాలతో పాటు పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సగర విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రతిభా పురస్కారాల ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించాలని సంఘం నిర్ణయం తీసుకుంది. ఈనెల 17వ తేదీన భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు భాగ్యనగరం నుంచి పాదయాత్రగా వెళ్లి భద్రాచలం కళ్యాణం ఉత్సవానికి అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర బృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులతో పాటు రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులను కార్యవర్గం సన్మానం చేసింది. భవిష్యత్తులో భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవానికి సగరులే ప్రతి ఏటా పట్టు వస్త్రాలను సమర్పించే ఆనవాయితీని ప్రారంభించడం అభినందనీ యమన్నారు. రాష్ట్ర కార్యవర్గాన్ని విస్తరించడంతో పాటు యువజన సంఘం, మహిళా సంఘం పూర్తి కార్యవర్గాలను ఏర్పాటు చేయాలని, కాల పరిమితి పూర్తయిన జిల్లాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర సంఘం తీర్మానం చేసింది. తెలంగాణ సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ తీసుకునే నిర్ణయాలను రాష్ట్ర సంఘం స్వాగతించింది. కోకాపేటలోని రెండు ఎకరాల ప్రభుత్వం అందజేసిన భూమిలో ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన ఎలాంటి చర్యలు ట్రస్టు తీసుకున్నా ఆ ట్రస్టు నిర్ణయాలను రాష్ట్ర సంఘం ఆమోదిస్తున్నట్లు కార్యవర్గం వెల్లడించింది. ఇతర అనేక అంశాలపై చర్చ జరిపిన రాష్ట్ర కార్యవర్గం భవిష్యత్తు ప్రణాళిక రూపొందించింది. ప్రత్యేకంగా రాష్ట్రంలో ఇతర ఏ కులాలు చేపట్టని విధంగా చేపట్టిన జనగణన కార్యక్రమం మధ్యలో నిలిచిపోయిందని, తిరిగి అన్ని జిల్లాల సహకారంతో ప్రారంభించి పూర్తి చేయాలని కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అధ్యక్షతన జరిగిన ఈ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, ముఖ్య సలహాదారులు ఆర్.బి. ఆంజనేయులు సగర, సలహాదారులు కె.పి రామ్ సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంయుక్త కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు మహిళా సంఘం అధ్యక్షులు స్రవంతి సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సందుపట్ల సాయి గణేష్ సగర, తదితరులు పాల్గొన్నారు.

# పబ్ లో బౌన్సర్, సర్వీస్ కెప్టెన్ మధ్య గొడవ..కళ్యాణ్, మల్లికార్జునుకు కత్తిపోట్లు



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి పబ్ కి వచ్చిన కస్టమర్ విషయంలో పబ్ బౌన్సర్, సర్వీస్ కెప్టెన్ మధ్య ఘర్షణ జరగగా కిచెన్ లోని కత్తితో బౌన్సర్ సర్వీస్ కెప్టెన్ పై దాడికి పాల్పడ్డాడు. అలాగే అడ్డుకోబోయిన మరోకరి పై కూడా దాడి చేయగా మరో ఇద్దరికి గాయాలు అయిన ఘటన రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం..గచ్చిబౌలి సైబరాబాద్ కమిషనరేట్ ఎదురుగా వైట్ హార్ట్ పబ్ ఉంది. ఈ పబ్ లో కృతిక్(23) అనే యువకుడు సర్వీస్ కెప్టెన్ గా, అమీర్ అనే వ్యక్తి బౌన్సర్ గా పనిచేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో అమీర్ కి తెలిసిన వ్యక్తి పబ్ కువచ్చాడు. ఫుడ్ ఆర్డర్ చేసి అనంతరం అది బాగాలేదని క్యాన్సల్ చేయాలని చెప్పాడు. అయితే ఒకసారి ఫుడ్ ఆర్డర్ చేసాక క్యాన్సల్ కాదని, కావాలంటే వేరే ఐటమ్ తీసుకు వస్తామని కృతిక్ సదరు కస్టమర్ కి చెప్పాడు. ఈ విషయంలో బౌన్సర్అమీర్, సర్వీస్ కెప్టెన్ కృతిక్ కు మధ్య గొడవ తలెత్తింది. ఈ గొడవ విషయాన్ని కృతిక్ సమీపంలో కొరియర్ ఉద్యోగం చేసే తన సోదరులు క్రాంతి, కళ్యాణ్ లకు సమాచారం అందించాడు క్రాంతి, కళ్యాణ్, తమతో పని చేసే మల్లికార్జున్ అనే వ్యక్తిని వెంట బెట్టుకొని పబ్ కి వెళ్లారు. బౌన్సర్అమీర్ కు వారికి మధ్య ఘర్షణ తలెత్తడంతో అమీర్ కిచెన్ లో ఉన్న కత్తితో నలుగురిపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో కళ్యాణ్, మల్లికార్జున్ కత్తి పోట్లకు గురయ్యారు. వీరిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా మల్లికార్జున్ పరిస్థితి విషమంగా ఉంది. ఈ మేరకు కేసు నమోదుచేసుకున్న రాయదుర్గం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన జర్నలిస్టు కుమార్తె వైష్ణవి

## విజేతగా నిలిచిన వైష్ణవి కి అభినందనలు వెల్లువ




శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లికలలు కనడం సహజంఫలాలు పొందడం విజేతల రహస్యం ఆశయాల సాధనకు కృషిచేయటం కర్తవ్యమైతే, సక్రమ ఆలోచనలే విజయ తీరాలకు సోపానం అలాంటి విజయాన్నే కైవసం చేసుకుంది. చిన్నారి వైష్ణవి..ఓ సామాన్య జర్నలిస్టు కూతురుగా, అరకొర వసతులున్నా ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా వాటిని సద్వినియోగం చేసుకుంటూ సంకల్పం తోడు అయితే చిన్నారి వైష్ణవి పదవ తరగతి పరీక్షలల్లో అసామాన్య రీతిలో 9.8 శాతం మార్కులు సాధించి చదువులమ్మ ఒడిలో విద్యా కుసుమంగా విరభూసింది, శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీలో నివాసముంటున్న పాత్రి కేయులు నాసారం ఎల్లేశ్ కుమార్తె ఎన్.వి.వైష్ణవి వెలిమెలలోని తెలంగాణ మోడల్ స్కూల్ నుంచి పదవ తరగతి పరీక్షలు వ్రాసింది, మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 9.8 మార్కులు సాధించిన వైష్ణవి స్కూల్ టాపర్ గా నిలిచింది. తెలంగాణ మోడల్ స్కూల్ లో పదవ తరగతి పరీక్షలు వ్రాసి టాపర్ గా నిలిచిన చిన్నారి వైష్ణవి ని పాఠశాల అధ్యాపక బృందంతో పాటు శేరిలింగంపల్లి జర్నలిస్టులు కూడా అభినందించారు. యెస్ యెస్ సి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బద్దం మల్లా రెడ్డి, కృష్ణ గౌడ్ వెలిమెల దాతృవులు ద్వారా సన్మానం. జీపీఏ 9.8 సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు నగదు బహుమతి, ప్రైజ్ జీపీఏ 9.7 సాధించిన విద్యార్థులకు వేయి రూపాయలు నగదు బహుమతి అందజేశారు. మా విద్యార్థులకు, సంస్థకు వారి సంజ్ఞ, మద్దతు కోసం నేను పరోపకారి వారికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి, కృష్ణ గౌడ్, ఉపాధ్యాయులు, టాపర్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో టాపర్ గా నిలిచిన లింగంపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

## విద్యార్థులకు అభినందనలు తెలిపిన..హెచ్ఎం శైలజ



ZPHS LINGAMPALLY SSC RESULTS 2023

| Sl. no | Medium | Total Students | Appeared | Passed | Pass % |
|---|---|---|---|---|---|
| 1 | T/M | 25 | 23 | 15 | 65% |
| 2 | E/M | 42 | 42 | 33 | 79% |
| | | | | | |
| Total | | 67 | 65 | 48 | 74% |

SSC RESULTS 2023-24

| School | No. of Students | | No. of Appeared | | No. of passed | | Pass Percentage | |
|---|---|---|---|---|---|---|---|---|
| | Boys | Girls | Boys | Girls | Boys | Girls | Boys | Girls |
| ZPHS LINGAMPALLY | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] | [illegible] |

శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాత లింగంపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 48 విద్యార్థులు పాస్ అయినారు. 74 శాతం రిజల్ట్ రావడం హెచ్ ఎం శైలజ సహకారం వలన విద్యార్థులు కనబర్చిన ప్రతిభకు హెచ్ ఎం శైలజ అభినందనలు జెలియజేశారు. అనంతరం ఇద్దరు విద్యార్థులు 9.3 జిపి సాదించసారు. బ్లేస్సి తండ్రి పేరు శ్రీనివాస్ హాల్ టిక్కెట్ నెంబర్ 2423252277, హాబీబా తండ్రి పేరు నవాబుఖాన్ 9.3 జిపి ఏ హాల్ టికెట్ నెంబర్ 2423252638. ఈ విద్యార్థులను స్పెషల్ గా అభినందించిన ప్రధానో పాధ్యాయులు శైలజ, తోటి ఉపాధ్యాయులు, మూను ముందు మొదటి ర్యాంకులు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శైలజ మాట్లాడుతూ..విద్యార్థులు కలలు కనండి కలలు సకరంచేసుకోండి, ఫలాలు పొందడం విజేతల రహస్యం ఆశయాల సాధనకు కృషి చేయటం కర్తవ్యమైతే, సక్రమ ఆలోచనలే విజయ తీరాలకు సోపానం అలాంటి విజయాన్నే కైవసం చేసుకుంది. ఇద్దరు విద్యార్థులు..ఓ సామాన్య ప్రభుత్వ పాఠశాలలో అరకొర వసతులున్నా ఏమాత్రం ఆత్మవిశ్వాసం కోల్పోకుండా వాటిని సద్వినియోగం చేసుకుంటూ సంకల్పం తోడు అయితే చిన్నారులు పదవ తరగతి పరీక్షలల్లో అసామాన్యరీతిలో 9.3 శాతం మార్కులు సాధించి చదువులమ్మ ఒడిలో విద్యా కుసుమంగా విరభూసినారు, మంగళవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 9.3 మార్కులు సాధించిన స్కూల్ టాపర్లు గా నిలిచిన విద్యార్థులను అధ్యాపక బృందంతో పాటు లింగంపల్లి గ్రామస్తులు కూడా అభినందించారు. యెస్ యెస్ సి పబ్లిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామస్తులు, తోటి అధ్యాపక బృందం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నకాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణ సోదరుల ఆత్మీయ సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసిన సందర్భంగా వారు మాట్లాడుతూ..నాయి బ్రాహ్మణులు కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని వారి సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు. నాయి బ్రాహ్మణులు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డికి తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాప్పుక, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కూకట్ పల్లి బిఆర్ఎస్ నుండి చంద్ర రెడ్డి, విట్టల్ బృందం



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 30 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్. చంద్రారెడ్డి, విటల్ ఆధ్వర్యంలో సుమారు ఐదు వందల మంది నాయకులు, కార్యకర్తలు ని వెంటే నడుస్తామని, కాంగ్రెస్ తోనే ప్రజాపాలన సాధ్యం గ్రహించి మంగళవారం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురేస్తామని, పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి డాక్టర్ జి.రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమని, కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతిఒక్కరి కృషి రేపటి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, మరేళ్ల శ్రీనివాస్, ఏకాంత్ గౌడ్, బాలింగ్ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో నిర్మల్ జిల్లా మొదటి స్థానం హర్షనీయం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్



నిర్మల్ ఏప్రిల్ 30(తరణం బ్యూరో )పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవడం చాలా సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా మొదటి ర్యాంకును సాధించడంతో అధికారులను కలెక్టర్ అభినందించారు. నిర్మల్ జిల్లా 99.09%తో ఫలితాల్లో మొదటి స్థానంలో నిలిచిందని, ఇది ఎంతో గొప్ప విషయం అని తెలిపారు. వరుసగా రెండోసారి ఫలితాల్లో మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయం అని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 8923 మంది పదవ తరగతి పరీక్ష రాయగా అందులో 8823 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేసినటువంటి డిఈఓ రవీందర్ రెడ్డి, ఇతర విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఫలితాలు ముందు వరుసలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఉత్తమ ఫలితాలు రావడానికి కృషి చేసిన డిఈఓ రవీందర్ రెడ్డిని అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ శాలువాతో సన్మానించారు. రానున్న రోజుల్లో కూడా మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీఈఓ రవీందర్ రెడ్డి, విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీరబల్లి మండలం సోమవరం గ్రామం లో సుగవాసి ప్రసాద్ బాబుఇంటింటి ప్రచారం

### పలువురు వైసిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరిక
### అడుగడుగునా పూలమాలలు వేసి స్వాగతం పలికిన గ్రామ ప్రజలు
### నిజమైన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత గౌరవం ఇస్తాం
### మీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి వేయించాలని అభ్యర్థించిన సుగవాసి



అన్నమయ్య ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లి మండలం సోమవరం పంచాయతీ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు సుడిగాలి పర్యటన చేశారు. మా అన్న రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి వేయించి ప్రజలు ఆశీర్వదించాలని సోమవరం పంచాయతీలో ఇంటింటికి తిరిగి ప్రసాద్ బాబు ప్రజలను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్ట కాలంలో కాపాడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ప్రాధాన్యత ఉంటుందని కార్యకర్తలు ఎవరు



అధైర్పడకుండా ఉండాలని పార్టీ బలోపేతానికి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఇటీవల కాలంలో వైసీపీలో నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన చేరికలు గురించి తెలియజేయడం కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిజమైన కార్యకర్తలకు ఎప్పుడు మొదట ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు.ప్రజలలో విశేషమైన స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడం ప్రజలంతా సంతోషంగా ఎదురుచూస్తున్నారని ఈ అరాచక వైసీపీ పాలనను తొందరలోనే ఇంటికి సాగనంపుతారని తెలియజేశారు.సోమవరం గ్రామంలోని పల్లెలలో ఇంటింటికి తిరిగి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి, పూలు చల్లి, టపాసులు పేల్చి,బ్యాండ్ మేళాలతో తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు బానుగోపాల్ రాజు, రెడ్డప్ప రెడ్డి,టిడిపి సీనియర్ నాయకులు శ్రీధర్ రెడ్డి ,ఎర్రపరెడ్డి సురేంద్ర రెడ్డి,కల్లూరు రామ్మోహన్ రెడ్డి,సోమవరం గ్రామ నాయకులు నాగ సుబ్బయ్య నాయుడు,ఈశ్వర్ రెడ్డి,బసిరెడ్డి,జయరామిరెడ్డి,వీరారెడ్డి, , రామ్మోహన్ నాయుడు,రాయ రమణ నాయుడు,రాయ వెంకటేశు నాయుడు,అబ్బూరి రెడ్డయ్య,నాగరాజ నాయుడు,ఆంజనేయులు నాయుడు, మట్లి గ్రామ సర్పంచ్ నాగార్జునాచారి చారి, సాంబయ్య, నేతి ఆంజనేయులు,హరి రాజు, మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ రాజు, గుదే నాగార్జున, మహిళా అధ్యక్షురాలు నాగ సుబ్బమ్మ,పార్లమెంట్ కార్య నిర్వాహ కార్యదర్శి నేతి రమేష్ బాబు, ఎల్ .జి.రమేష్ రాజు, మట్లి నాగభూషయ్య నాయుడు, బిజెపి నాయకులు వీరబల్లినరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి తెదేపా తోనే సాధ్యం

### - పుట్టా ఆనంద్



బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 30(తరణం విలేఖరి) రాష్ట్ర అభివృద్ధి తెదేపా తోనే సాధ్యమని టీటీడీ మాజీ చైర్మన్, మైదుకూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సోదరుడు బ్రహ్మంగారి మఠం మండల తెదేపా ఇంచార్జ్ పుట్టా ఆనంద్ తెలిపారు. ఆయన తన స్వంత పంచాయతీ అయిన పలుగురాళ్ల పల్లెలోని యర్రంపల్లె, బొగ్గులవారి పల్లె గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ తెదేపా అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా పుట్టా ఆనంద్ మాట్లాడుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి మా అన్న పుట్టా సుధాకర్ యాదవ్ ను గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని పుట్టా ఆనంద్ తెలిపారు. అనంతరం పుట్టా ఆనంద్ ను అభిమానులు మరియు గ్రామ ప్రజలు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, నాయకులు ముదుమాల పోలిరెడ్డి, యస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, పూజ శివ యాదవ్, లగసాని వీరయ్య, లగసాని గంగరాజు, బసిరెడ్డి బాల దుగ్గి రెడ్డి, జిల్లా తెదేపా కార్యదర్శి బసిరెడ్డి పోలిరెడ్డి, మీసాల దుగ్గిరెడ్డి, చెన్నయ్య, మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డి పల్లె రామ సుబ్బారెడ్డి, రాజారెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, నరసింహారెడ్డి, శంకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బుజ్జి, రవీంద్ర, బాలగాని నారాయణ, రామానాయుడు, సురేంద్రారెడ్డి, ఓబుల్ రెడ్డి, దాస్, రవి తో సహ తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దద్దరిల్లున దళిత గర్జన సభ

### దళితుల పక్షాన తెలుగుదేశం పార్టీ
### వెల్లడించిన ఉమ్మడి టిడిపి అభ్యర్థి
### బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి....

కర్నూల్ ఎప్రెల్ 30 తరణం బ్యూరో ఎమ్మిగనూరు పట్టణం స్థానిక మాచాని సోమప్ప మెమోరియల్ హాల్ నందు దళిత గర్జన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి బీవీ జయ నాగేశ్వర రెడ్డి హాజరై దళిత సమస్యలపై మాట్లాడారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్సార్ పార్టీ ఐదేళ్ల కాలంలో దళితులకు రావాల్సిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే దళితుల సంక్షేమానికి కృషి చేస్తామని సైకిల్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోనెగండ్ల, గురజాల, మల్కాపురం, గ్రామాల దళితులు బివి జయ నాగేశ్వర రెడ్డి, ఆధ్వర్యంలో



తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన కార్యకర్తలను సాధారంగా ఆహ్వానించి కార్యకర్తలకు నాయకులకు తెలుగుదేశం పార్టీ కండవు కప్పి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు

# ఇంటర్ లో ఉత్తీర్ణులైన విద్యార్థిను లు మహిళా డిగ్రీ కళాశాలలో చేరండి.

### మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు బహుమతులు,
### ప్రిన్సిపాల్ కు సన్మానం.




మదనపల్లి ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ కృష్ణ వేణి అధ్యక్షతన మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఈ ఏడాది జరిగిన పబ్లిక్ పరీక్షలలో పాసై జిల్లా టాపర్, కళాశాల టాపర్ గా మార్కులు సాదించిన పది మంది విద్యార్థినులకు బహుమతులు ప్రధానం తో పాటు, ప్రతి ఇక్కరికి 500 నగదు బహుమతి ని ప్రిన్సిపాల్ కృష్ణవేణి మరియు అధ్యాపక బృందము చేతుల మీదుగా కళాశాల విద్యార్థినులకు అందజేయడం జరిగింది. మొదటి సంవత్సరం లో మహిళా డిగ్రీ కళాశాల లో చేర్చుకొనుటకు ఉచితంగా రిజిస్ట్రేషన్ , అన్ని కోర్స్ ల పట్ల అవగాహన కల్పిస్తూ ఇంటర్ పాసైన విద్యార్థినులు డిగ్రీ కళాశాల లో చేరాలని ఆమె కోరారు. ప్రిన్సిపాల్ బాల కృష్ణ మూర్తి ఈ విద్యా సంవత్సరం లో ఉత్తమ ఫలితాలు సాదించారని, అలాగే జూనియర్ ప్రభుత్వ కళాశాల ల్లో జిల్లాలో ప్రధమ స్థానం లో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగె ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను బహుమతులతోను, మంచి ఫలితాలు సాదించి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాల కృష్ణమూర్తిని, శాలువ, పూల మాల తో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపకులు, సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అద్యాపకులు పాల్గొన్నారు.

# మట్టిలో ప్రారంభమైన అకేపాటి ఇంటింటి ప్రచారం

### ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి సంక్షేమ పథకాలకు పట్టం కట్టండి
### ప్రజలకు సుపరిపాలన జగనన్నతోనే సాధ్యం
### రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి



అన్నమయ్య ఏప్రిల్ 30( తరణం బ్యూరో)అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లె మండల%శీ%,మట్లి గ్రామంలో రాజంపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటిఅమర్నాథ్ రెడ్డి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతిఒక్కరు వై సీపీ ఫ్యాను గుర్తు కు ఓట్లు వేసి సంక్షేమ పథకాల కు పట్టం కట్టాలని ప్రజల ను కోరారు .గత ఐదు సంవత్సరాలుగా ప్రజలకు సుపరిపాలన అందించిన ఘనత వైయస్ జగన్ మోహన్ రెడ్డికిచెందుతుందన్నారు మట్లి ఎల్లంపల్లి ,మట్లి పెద్దూరులో పలు కుటుంబాలు టిడిపిలో నుంచి వైసీపీ లో చేరారు. బత్తిన వాండ్లపల్లెలో వైయస్సార్ పార్టీ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి అకేపాటి అమర్నాథ్ రెడ్డి



ఎల్లమ్మ తల్లి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, జేసి ఎస్ మండల కన్వీనర్ నరేష్ స్వామి,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గృహ సారథులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల విధుల్లో మైక్రో అబ్జర్వర్స్ అప్రమత్తంగా విధులు నిర్వహించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్

నిర్మల్ ఏప్రిల్ 30(తరణం బ్యూరో ) పార్లమెంట్ ఎన్నికల విధులు మైక్రో అబ్జర్వ్ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంఘవాన్ ఆదేశించారు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సూక్ష్మ పరిశీలకులకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో సూక్ష్మ పరిశీలకుల పాత్ర అత్యంత కీలకమైందని తెలిపారు. పోలింగ్ రోజు మాక్ పోల్ నిర్వహించేటప్పుడు ప్రతి చిన్న అంశాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అనధికార వ్యక్తులు ఎవరూ కుడా పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాక్ పోలింగ్ నిర్వహించిన తర్వాత రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో సి ఆర్ సి ప్రక్రియను పూర్తి చేసిన తర్వాతనే పోలింగ్ ప్రక్రియను చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల లోపు ఎటువంటి రాజకీయ పార్టీల ప్రచారాలకు సంబంధించిన పోస్టర్లు ఉండకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల అధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన సమాచారాన్ని ఫ్లెక్సీల రూపంలో పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కు సంబంధించి అన్ని అంశాలను రిజిస్టర్ లలో పకడ్బందీగా నమోదు చేయాలని తెలిపారు. అన్ని రిపోర్టులను సకాలంలో అందజేయాలని ఆదేశించారు. అనంతరం సూక్ష్మ పరిశీలకులకు మాస్టర్ ట్రైనర్లు శ్రీనివాస్ లు ఈవీఎంల నిర్వహణ, ఎన్నికల విధులపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగరావ్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

01.05_Thur-Tharanam 1-8.qxd 4/30/2024 8:09 PM Page 7



# ఉషోదయ కళాశాలలో మే 1నుండి వేసవి యోగ శిక్షణ తరగతులు

**..యోగ గురువు పుల్లేటి సతీష్**



(చోడవరం.ఏప్రియల్30, తరణం ప్రతినిధి)ఈనాటి బాలలే రేపటి బావి భారత పౌరులు చిన్న వయసు నుండి విద్యార్థిని విద్యార్థుల్లో ఆరోగ్యం గురించి ఆహారం గురించి అవగాహన పెంచి విద్యార్థులను శారీరక మానసిక ఆధ్యాత్మిక సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ఈ యోగా శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలియజేస్తూ చోడవరం ఉషోదయ కళాశాలలో మే1,వ తారీకు నుండి 31 వరకు నెల రోజులు పాటు విద్యార్థినీ విద్యార్థులకు ఈ యోగా శిక్షణ తరగతులు నిర్వహించబడతాయి అని తెలియజేస్తూ మరిన్ని వివరాలకు 9291276900 ఫోన్ నెంబర్ ను సంప్రదించవలసినదిగా చోడవరం పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు

# ఆరోగ్య కార్యక్రమాల వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలి

**. డి..ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య**



రాయచోటి ఏప్రిల్30 తరణం ప్రతినిధి ఆరోగ్య కార్యక్రమాల వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి (డి..ఎమ్.హెచ్..ఓ )డాక్టర్ కొండయ్య అన్నారు. ఈరోజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వారి కార్యాలయంలో జిల్లా లోని 48 పి.హెచ్.సి ల మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాల హెచ్.ఐ.ఎమ్.ఎస్(ఆరోగ్య సమాచార నిర్వహణ వ్యవస్థ)నోడల్ అధికారుల మాసపు సమావేశం డి.ఎమ్. హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య అధ్యక్షత న నిర్వహించారు.ఈసందర్భంగా డి.ఎమ్.హెచ్.ఓ డాక్టర్ కొండయ్య మాట్లాడుతూ పి.హెచ్.సి లో వైద్యాధికారుల తర్వాత రిపోర్టులు,క్షేత్ర స్థాయిలో కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తారని అదేసమయంలో ఆరోగ్య కేంద్రాలనుండి జిల్లాకు రోజువారీ ,వారపు,పక్షపు,నేవారీ నివేదికలు పంపడం లో మరియు ఆన్లైన్ చేయడం లో నిర్లక్ష్యంగా ఉండరాదని సూచించారు. ప్రతీ పి.హెచ్.సి నోడల్ అధికారి వారి పి.హెచ్.సి రిపోర్టులు పెండింగ్ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిదేనని అన్నారు.డి.పి.ఎమ్.ఓ.డాక్టర్ రియాజ్బేగ్ మాట్లాడుతూ హెచ్.ఎమ్.ఐ. ఎస్ పోర్టల్,ఆర్.సి.హెచ్ పోర్టల్,పి.ఎమ్.వి.వి.వై మరియు అమలు లో ఉన్న అన్ని పోర్టల్స్ లో అప్డేట్ గా సమాచారాన్ని ఈరోజు కు ఆరోజు అప్లోడ్ చేయాలన్నారు.ప్రతీ ఆరోగ్య కేంద్రం లో హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రేషన్ ఐ. డి లు చేసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వాతావరణము లో ఎండలు ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ, వడగాలులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని వీటికి గురికాకుండా ప్రజలు తీసు కోవాల్సిన జాగ్రత్తలు పై విరివిగా అవగాహన సమావేశాలు నిర్వహించాలని,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్స్ నిర్దేశించిన చోట నిల్వలు ఉంచాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డి.ఐ. ఓ డాక్టర్ ఉషశ్రీ, ఎస్.ఓ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

# పుత్తా చైతన్యకు ఘన స్వాగతం.





కమలాపురం, ఏప్రిల్ 30( తరణం విలేకరి)కమలాపురం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి పుత్తా కృష్ణచైతన్యరెడ్డి మంగళవారం ఓబాయపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయనకు స్థానిక టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించి, టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎంపీగా గెలిస్తే అభివృద్ధికి కృషి..

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎంపీ వరప్రసాద్ రావు



నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )ఎంపిగా గెలిస్తే ఏడాదిలోపు సముద్ర ముఖ ద్వారాలను ప్రారంభిస్తామని. పులికాట్ సరస్సులో కేంద్ర పర్యావరణ శాఖ ఆంక్షలు సడలిస్తామని తిరుపతి బీజేపీ ఎంపి అభ్యర్ది వరప్రసాద్ రావు తెలిపారు. గూడూరు పట్టణంలోని సనత్ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గూడూరు పట్టణంలోని సనత్ నగర్ కు వచ్చిన బీజేపీ ఎంపి అభ్యర్ధి వరప్రసాద్ రావుకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అక్కడివారితో ఆయన మాట్లాడారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో గెలిపించేందుకు క్రుషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా విశ్రాంత బ్యాంకు మేనేజరు నరసప్ప బీజేపీలో చేరడంతో ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్ది వరప్రసాద్ రావు మాట్లాడుతూ...టిడిపి. బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని ఎంపిగా గెలిస్తే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. గూడూరు పురపాలక సంఘానికి అమ్రుత అమృత పథకంతో సమానంగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని, ఫ్లైవోవర్ వంతెన, ఆటో నగర్ నిర్మాణ పనులు వేగిరంగా జరిగేలా చూస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఇంకా మరికొందరు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు మన్నెం శ్రీనివాసులు,నాయకులు చంద్రప్ప, పురుషోత్తం, వెంకట సుబ్బయ్య, తాల ఉషను నాయుడు దిలీప్ కుమార్ వివీస్ తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత గౌరవం ఇస్తాం



ఒంటిమిట్ట ఏప్రిల్ 30 తరణం విలేఖరి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం మండపం పల్లి పంచాయతీ నందు రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం మంగళవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి వేయించి ప్రజలు ఆశీర్వదించాలని మండపం పల్లి పంచాయతీలో ఇంటింటికి తిరిగి ప్రజలను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం కష్ట కాలంలో కాపాడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ప్రాధాన్యత ఉంటుందని కార్యకర్తలు ఎవరు అధైర్పడకుండా ఉండాలని పార్టీ బలోపేతానికి తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. ఇటీవల కాలంలో వైసీపీలో నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన చేరికలు గురించి తెలియజేయడం కార్యకర్తలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నిజమైన కార్యకర్తలకు ఎప్పుడు మొదట ప్రాధాన్యత ఉంటుందని తెలియజేశారు.ప్రజలలో విశేషమైన స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవడం ప్రజలంతా సంతోషంగా ఎదురుచూస్తున్నారని ఈ అరాచక వైసీపీ పాలనను తొందరలోనే ఇంటికి సాగనంపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు, తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, బిజెపి కార్యకర్తలు, తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మదనపల్లిలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయం.

## జిల్లా తెలుగు రైతు కార్యనిర్వహక కార్యదర్శి వంటికొండ వెంకటేష్.



మదనపల్లె ఏప్రిల్ 30, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి )త్వరలో జరగబోవు ఎన్నికల్లో మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నమయ్య జిల్లా రైతు కార్య నిర్వాహక కార్యదర్శి వంటికొండ వెంకటేష్ పేర్కొన్నారు. ఇటీవల 16 వార్డు కమ్మ వీధి నందు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్వగృహానికి ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా,మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు ఉమ్మడి బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తనయుడు నల్లారి నిఖిలేష్ రెడ్డి విచ్చేసి కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మంగళవారం వంటికొండ వెంకటేష్ మాట్లాడుతూ పాలన పట్ల మంచి పట్టు ఉన్న నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,షాజహాన్ బాషాలు ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులగా ఉండడం అదనపు బలమన్నారు. వైకాపా పాలన, విధానాల పట్ల రాష్ట్ర ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, మే 13న ఓటుతో ఆ పార్టీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇకపోతే రాజంపేట ఎంపీగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, మదనపల్లి ఎమ్మెల్యేగా షాజహాన్ బాషా తిరుగులేని మెజార్టీతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి ఎన్డీఏ కూటమిని అధికారంలోకి తీసుకు రావడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చినబాబు, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ మరియు సంగం హరి, నాదెళ్ల శివ లు పాల్గొన్నారు.

# అమరన్న గెలుపే మా లక్ష్యం

## ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి,పోలా శ్రీనివాసులు రెడ్డి



రాజంపేట.ఏప్రిల్. 30 (తరణం ప్రతినిధి) రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి లు అమరన్న గెలుపే లక్ష్యంగా ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు.మంగళవారం రాజంపేట పట్టణంలోని 11, 12 మున్సిపల్ వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రజలకు కరపత్రం ఇచ్చి వివరించడం జరుగుతుంది. మళ్ళీ సంక్షేమ పాలన కొనసాగాలి అంటే ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉంటేనే సాధ్యం అవుతుంది అని, అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి రాజంపేటలో ఎమ్మెల్యే గా గెలుస్తేనే ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అవుతారని ప్రజలకు చెప్పడం జరుగుతుంది. అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రెడ్డిమాసి రమేష్ నాయుడు, పోలా సాయి వైభవ్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ కృష్ణయ్య శెట్టి, డీసీఎంఎస్ చైర్మన్ దందు గోపి, యల్లయ్య, ఉదయ్, వెంకటసుబ్బయ్య, జాకిర్, బొజ్జ పెంచలయ్య, పెంచలరెడ్డి, రేవూరి చిన్న, రోషన్, నూర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు దారుణ హత్య.



కమలాపురం, ఏప్రిల్ 30తరణం విలేకరి)కమలాపురం పక్కీర్ వీధిలో మంగళవారం తెల్లవారుజామున యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు.మహమ్మద్ గని (26 )కొందరి యువకులతో ఇటీవల ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా కొందరు యువకులు మంగళవారం వెకువజామున ఇంటికి వెళ్లి దాడి చేశారు. ఈ ఘటనలో ఘని అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.ఇతనితో పాటు ఇతని కుటుంబీకులు కూడా గాయాలు పాలు అయ్యారు. మృతుడు అవివాహితుడు తల్లి తండ్రి దగ్గరనే ఆశ్రయం పొందుతూ

ఉన్నాడు.విషయం తెలుసుకున్న డీఎస్పీ షరీఫ్, సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశవరెడ్డిలు సంఘటనా స్థలానికి చేరుకొని మృతికి గల వివరాలను ఆరాతీస్తున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ హత్యకు సంబంధించిన కేసు నమోదు చేసి దర్యాప్తును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు రెండు గ్రూపులలో మొదలైన చిన్న చిన్న తగాదాలే హత్యకు దారి తీసినట్టు తెలిపారు. పరస్పరం ఇరువురుగాలవారు ద్విచక్ర వాహనంపై దాడి చేసుకోవడం హత్య వరకు వెళ్లడం జరిగిందన్నారు. హత్యకు సంబంధించిన అనుమానితుల పట్టుకునేందుకు చర్యలను ప్రారంభించినట్లు తెలిపారు. త్వరలో అంతకులను పట్టుకుంటామని ఆయన తెలిపారు.

01.05_Thur-Tharanam 1-8.qxd 4/30/2024 8:09 PM Page 8



# జిల్లాలో ఎన్నికల బరిలో 129 మంది

## నెల్లూరు పార్లమెంటుకు 14 మంది
## అసెంబ్లీ నియోజకవర్గాలకు 115 మంది అభ్యర్థులు,
## అభ్యర్థులందరూ ఎన్నికల నియావళిని తప్పకుండా పాటించాలి..
## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్, ఎస్పి ఆరీఫ్ హాఫీజ్




నెల్లూరు ఏప్రిల్ 30(తరణం బ్యూరో )2024 సాధారణ ఎన్నికల ప్రక్రియలో ప్రధానఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ పూర్తయి జిల్లాలో ఎన్నికల బరిలో 129మంది నిలిచినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం.హరినారాయణన్ వెల్లడిరచారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీడియా కేంద్రంలో జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో కలిసి కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల ప్రక్రియ పూర్తయి ఎన్నికల బరిలో వున్న అభ్యర్థుల జాబితాను ప్రచురించినట్లు చెప్పారు. నెల్లూరుపార్లమెంటుకు 14 మంది, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి 22 మంది, కావలిలో 13, ఆత్మకూరు 13, కోవూరు 13, నెల్లూరు సిటీ 15, నెల్లూరు రూరల్ 13, సర్వేపల్లి 13, ఉదయగిరిఅసెంబ్లీనియోజకవర్గాల్లో 15 మంది మొత్తం 115మంది ఎన్నికల బరిలో నిలిచినట్లు కలెక్టర్ వెల్లడిరచారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మేనెల 13న పోలింగ్ తేదీ అని, ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటలలోగా పోలింగ్ నిర్వహిస్తామని, సాయంత్రం 6 గంటల తర్వాత క్యూలైన్లలో ఉన్న ప్రతిఒక్కరికి ఓటుహక్కు కల్పిస్తామని కలెక్టర్ చెప్పారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకునేందుకు ప్రభుత్వం మే 13న లేబర్ హాలిడేగా ప్రకటించినట్లు చెప్పారు. ప్రజాప్రాతినిథ్య చట్టం 126సెక్షన్ ప్రకారం పోలింగ్‌కు 48 గంటల ముందు అంటే మే 11వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ఎన్నికల ప్రచారాలకు అనుమతి వుంటుందని కార్డులతో ఓటుహక్కును వినియోగించుకునే వెసులుబాటు ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. ఈమేరకు ప్రతిఒక్కరూ ఓటరు స్లిప్పుతో పాటు గుర్తింపు కార్డు తీసుకొచ్చి ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. మే 2 నుంచి ప్రతి ఇంటికి ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సర్వీసు ఓటర్లందరూ వారి నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లోనే పోస్టల్‌బ్యాలెటు ఓట్లు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటివరకు 19వేల దరఖాస్తులు అందించామని, మరో రెండురోజుల్లో 3వేల ఫామ్%-%12లు అందించనున్నట్లు చెప్పారు. సుమారు 20వేల మంది పోస్టల్ బ్యాలెట్లు వినియోగించుకునేలా ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సర్వీసు ఓటర్లకు ఏ నియోజకవర్గాల్లో ఓటు హక్కు ఉంటే ఆ నియోజకవర్గ కేంద్రంలోనే ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఫెసిలిటేషన్ కేంద్రాల్లో మే నెల 5 నుంచి 7వ తేదీ వరకు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పార్లమెంటుకు, అసెంబ్లీకు రెండు ఓట్లు వేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. 229 మంది అత్యవసర విభాగాల్లో పనిచేస్తున్న వారు మాత్రం వారికి కేటాయించిన రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో మే నెల 7వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 5 గంటలవరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు, వికలాంగులు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునేందుకు 1712మందికి ఫామ్%-%12డి అందించామని, వీరు మే నెల 3 నుంచి 5వ తేదీ వరకు ఒకసారి, 8 నుంచి 10వ తేదీ వరకు రెండువిడతల్లో ఇంటివద్దనే పార్లమెంటు, అసెంబ్లీకి రెండు ఓట్లు వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. సీజ్‌చేసిన నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీ ఆధ్వర్యంలో తగిన ఆధారాలతో పరిశీలించి రూ.10లక్షల లోపు అయితే తిరిగి అందిస్తున్నామని, రూ.10లక్షలకు పైబడితే ఇన్‌కంటాక్స్ అధికారులు విచారణలో ధ్రువీకరణ అయితే అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. బ,ా ం ఠ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జిల్లాలోని ప్రశాంతవాతావరణంలో స్వేచ్ఛగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నామని, అభ్యర్థులందరూ కూడా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు. అనంతరం ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ మాట్లాడుతూ..జిల్లాలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఎన్నికలను నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామని, చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు ముమ్మరం చేశామని ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ పేర్కొన్నారు. జిల్లాలో చేపట్టిన పలు తనిఖీల్లో ఇప్పటివరకు రూ.2.51 కోట్లు సీజ్ చేసినట్లు చెప్పారు. 26.50 లక్షల మద్యం సీజ్ చేశామన్నారు. 982మంది రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు ఎస్పీ వివరించారు. పక్కాగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణకు 3 బిఎస్ఎఫ్, 4 తమిళనాడు స్పెషల్ ఆర్మడ్ ఫోర్సు పోలీసు బృందాలను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యం చేసేందుకు పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా సమాచారపౌరసంబంధాల అధికారి కె సదారావు, డిపిఆర్‌వో టి మోహన్‌రాజు, ఇంజనీర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కె వి ఎస్ ఎం రఘునాథ్ జయంతి సందర్భంగా అన్నదానం

## -మా అమ్మ ఒడి పిల్లలకు అన్నదానం
## -కే నాగిని




కడప దేవుని కడప ఏప్రిల్30( తరణం విలేకరి) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన స్వర్గీయ కె.వి.ఎస్.ఎం రఘునాథ్ గారి జయంతి సందర్భంగా కడప- రాజంపేట బైపాస్ లో గల మా అమ్మ ఒడి అనాధ శరణాలయంలో పిల్లలకు అన్నదానం చ్ఛేశామని తరణం ఎండి రఘునాథ్ గారి సతీమణి కె నాగిని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన భర్త గారి ఆశయాన్ని నెరవేరుస్తున్నానని తెలిపారు. రఘునాథ్ గారి తండ్రి కె.వి పార్థసారథి మాట్లాడుతూ ఆశ్రమ అభివృద్ధికి తమ వంతు సహకారము అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్ గారి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# వ్యయ పరిశీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

## -రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం
## -జిల్లాలో ఎన్నికల సన్నద్ధతపై సంతృప్తి వ్యక్తం




కడప, ఏప్రిల్ 30 (తరణం బ్యూరో) : వైఎస్ఆర్ జిల్లాలో ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే.. వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్) ఎన్నికల నిర్వహణ అధికారులకు సూచించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో కేంద్ర ఎన్నికల కమిషన్ ద్వారా.. రాష్ట్రానికి ప్రత్యేక వ్యయ పరిశీలకులుగా నియమితులైన నీనా నిగం (రిటైర్డ్ ఐఆర్ఎస్).. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లాకు కేటాయించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ భారతి కే.ఎస్., సత్యేంద్ర సింగ్ మెహరా, రాజేష్ కుమార్ మీనా, జెసి గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఏఎస్పీ సుధాకర్ లు హాజరయ్యారు. సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు.. జిల్లాలో సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత కోసం జిల్లా యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రత్యేక వ్యయ పరిశీలకులు నీనా నిగంకు వివరించారు. జిల్లాలోని 7 నియోజక వర్గాలు, అన్నమయ్య జిల్లాకు సంబంధించి ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలతో కలిపి మొత్తం 2035 పోలింగ్ కేంద్రాలతో పాటు.. 22 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం 16 విభలగాలకు సంబందించి నోడల్ అధికారులు, 7 నియోజక వర్గాలకు రిటర్నింగ్ అధికారుల పర్యేక్షణలో అన్ని ఏర్పాట్లు సజావుగా జరుగుతున్నాయన్నారు. రెండు విడతల్లో పోలింగ్ సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని.. పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో అన్ని ఏర్పాట్లు చేసుకున్నామని ఎక్కడా ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. ఎంసిసి, వ్యయ పర్యవేక్షణ, సమాచార సాంకేతికత, ఈవీఎం ల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ ల నిర్వహణ, ఎంసిఎంసి తదితర అంశాలకు నోడల్ ఆఫీసర్లను కేటాయించామని వారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న మరియు విడుదల చేసిన డబ్బు, మద్యం తదితర అంశాలపై ఆమెకు వివరించారు. అనంతరం రాష్ట్ర ప్రత్యేక వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ.... భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అనుసరించి ఎన్నికలలో పోటీ చేయబోయే ప్రతి ఒక్క అభ్యర్థికి సమాన అవకాశాలు ఉండాలని అటువంటి సమాన అవకాశాలను కలిగించడంలో ఎన్నికల సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్ టి తదితర బృందాల నిఘా ఏర్పాట్లు, పర్యవేక్షణ చర్యలు బాగున్నాయని వీటిని ఇలాగే కొనసాగించాలన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కడప జిల్లాలో జరిగే ఎన్నికలకు విశేషమైన ప్రాముఖ్యం ఉందన్నారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా చేపట్టే.. వ్యయ పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, సజావుగా పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. కాగా జిల్లాలో ఎన్నికల సన్నద్ధత సంతృప్తికరంగా ఉందని, ఎన్నికలకు కేటాయించిన సిబ్బంది పనితీరు ఉత్సాహకరంగా, ఇదే సన్నద్ధతను ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కొనసాగించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్పెండించర్ కమిటీ సభ్యులు ఆనంద్ నాయక్, నాగరాజ రావు, వెంకటేశ్వర్లు, 16 విభాగాలకు చెందిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిష్కార కమిటీ విచారణతో.. సీజర్ నగదు/వస్తువుల విడుదల సులభతరం..

## !!-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు
## -కలెక్టరేట్ విసి హాలులో ప్రతిరోజూ ఉ. 11 గంటలకు కమిటీ హాజరు
## -ఇప్పటి వరకు పరిష్కారం కోసం వచ్చిన కేసులు : 134 అమౌంట్ విలువ రూ.1,036 లక్షలు
## -పరిష్కారం అయిన కేసులు : 115, విడుదలైన అమౌంట్ : 251 లక్షలు



కడప, ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో స్వాధీనం చేసుకుని ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కాని నగదు/వస్తువులను సులభంగా విడుదల చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ ద్వారా తక్షణ పరిష్కారాన్ని అందివ్వడం జరుగుతోందని.. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తెలిపారు.సార్వత్రిక ఎన్నికలు 2024 కోడ్ అమలు నేపథ్యంలో.. జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ తనిఖీల ద్వారా జప్తు చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కానీ ప్రతి కేసును సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు స్వయంగా పరిశీలించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లోని విసి హాలులో ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులు హాజరవుతారని, తగిన ఆధారాలతో వచ్చిన సీజర్స్ కు సంబంధించిన వారితో నేరుగా విచారించడం జరుగుతుందన్నారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో గానీ, రాజకీయ పార్టీతో గానీ, ఎన్నికల ప్రచారంతో గానీ ఎలాంటి సంబంధం లేకుండా జప్తు చేయబడి.. ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయనటువంటి వాటిపై.. స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రకారం కమిటీ విచారిస్తుందన్నారు. సంబందిత ఆధారాలను పరిశీలన, విచారణ, నిజనిర్ధారణ అనంతరం సీజర్ చేయదగినవి కాదని నిర్ధారించాక.. సదరు కేసును/ స్వాధీనం చేసుకున్న నగదును సంబందిత వ్యక్తులకు విడుదల చేయడానికి కమిటీ తక్షణమే చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటి వరకు (మంగళవారం) జిల్లా వ్యాప్తంగా పలు రకాల సీజర్స్ ఎన్ఫోర్స్మెంట్ టీముల ద్వారా.. రూ.1,159 లక్షల విలువ చేసే 1,306 కేసులు నమోదు కాగా అందులో 1,172 కేసులకు ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరిగిందన్నారు. ఎఫ్.ఐ.ఆర్. ఫైల్ కాగా మిగిలిన 134 కేసులు (రూ.1,036 లక్షల విలువైన) సీజర్స్ పరిష్కార కమిటీ దృష్టికి రాగా.. అందులో సరైన ఆధారాలతో 115 కేసులను పరిష్కరించి అందుకు సంబంధించిన రూ.251 లక్షల విలువైన మొత్తాన్ని విడుదల చేసి సంబంధీకులకు అప్పగించడం జరిగిందన్నారు. మిగిలిన 19 కేసుల్లో.. 11 కేసులు తదుపరి విచారణ కోసం ఉంచగా... మరో 8 కేసులను సరైన ఆధారాలు లేకపోవడంతో పెండింగ్ లో ఉంచడమైనదని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు. 1) జి. నాగరాజ రావు - నోడల్ ఆఫీసర్, ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్.సెల్ : 92478266422) డి. ఆనంద్ నాయక్ - ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ మెంబర్. సెల్ : 98499009603) ఎం.ఎస్. వెంకటేశ్వర్లు - ఎక్స్పెండిచర్ మానిటరింగ్ కమిటీ మెంబర్. సెల్ : 9848778492జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ సభ్యులుగా ఉన్నారు అని అన్నారు.

# 685 ఫిర్యాదులకు పరిష్కారం

## -జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!
## -కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు...
## 689 ఫిర్యాదులకు 685 పరిష్కారం, రూ.3,91,37,735 ల నగదు, రూ.7,68,70,823 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్
## -జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు




కడప, ఏప్రిల్ 30 (తరణం బ్యూరో)జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 689 ఫిర్యాదులు అందగా.. 685 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 30-04-2024 (మంగళవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది అని మొత్తం 689 ఫిర్యాదులు అందగా 685 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగిందని 4 ప్రోగ్రెస్ లో ఉన్నాయని అన్నారు. సి.విజిల్ ద్వారా మొత్తం 428 కేసులు నమోదు కాగా అందులో 262 నిజనిర్ధారణ కాగా, 165 నిరాధారమైనవిగా గుర్తించడమైనది అని అన్నారు. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (30-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,91,37,735 ల మేర నగదు, రూ.7,68,70,823 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగిందని అలాగే 1,185 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.